MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 174 | గురువారం 29 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

భయం వద్దు.. ఆదుకుంటాం

తుఫాన్ బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 29):
తుఫాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 4,600 కోట్ల నష్టం వాటిల్లినట్లు సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు నాయుడు గురువారం పర్యటించారు. మొదట ఏరియల్ వ్యూ ద్వారా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలోని చెయ్యేరు, వేట్లపాలెం, గచ్చకాయలపొర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతన్నలకు ధైర్యం చెప్పారు. పునరావాసకేంద్రాల్లో ఉన్న బాధితుల వద్దకు వెళ్లి మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం గచ్చకాయలపొర గ్రామంలో మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు కేంద్ర బృందాలు శుక్రవారం రానున్నాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తే వాస్తవాలు - మిగతా2లో

తిరుమలలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు

తిరుమలలో ప్రస్తుతం 150 రోజులకు సరిపడా నీటి నిల్వలు

డ్యామ్‌లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి

అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 29

తిరుమలలో భక్తుల నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ పటిష్ట చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గురువారం తిరుమలకు నీటిని సరఫరా చేసే డ్యామ్‌లు, నీటి నిల్వలను పరిశీలించి సమీక్షించారు.
ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు మీడియాతో మాట్లాడుతూ, తిరుమలకు నీటి సరఫరా అందించే డ్యామ్‌లను స్వయంగా పరిశీలించి నీటి నిల్వలపై సమీక్షించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మార్చి, ఏప్రిల్ నెలల వరకు సరిపోతాయని వెల్లడించారు. ఒకవేళ వర్షాలు కురవని పరిస్థితి ఏర్పడితే చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి తగిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇటీవల జరిగిన సమావేశంలో తిరుమల నీటి అవసరాల అంశాన్ని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లగా, వర్షాలు కురుస్తాయని, నీటి కొరత ఉండదని ఆయన విశ్వాసం వ్యక్తం చేసినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కళ్యాణి డ్యామ్ లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందిస్తామని వెల్లడించారు.
టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, తిరుమలలోని డ్యామ్ లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు రాబోయే 150 రోజులకు సరిపోతాయని వివరించారు తిరుమలలో రోజువారీ నీటి అవసరం 50 లక్షల గ్యాలన్లు కాగా, ఇందులో 50 శాతం టీటీడీ సొంత డ్యామ్‌ల నుంచి, మిగిలిన 50 శాతం కళ్యాణి డ్యామ్ నుంచి వినియోగిస్తున్నట్లు తెలిపారు.
సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో కురిసే వర్షాలతో డ్యామ్‌లు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందన్నారు. అన్ని డ్యామ్‌లు నిండితే సుమారు ఏడాదిన్నర పాటు తిరుమలలో నీటి ఎద్దడి ఉండదని పేర్కొన్నారు. తిరుమలలో నీటి వృథాను అరికట్టి పొదుపుగా వినియోగించేందుకు భక్తులకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు అదనపు ఈవో తెలిపారు. కాటేజీలు, గదుల్లో నీటి లీకేజీలను అరికట్టడంతో పాటు ఆటోమేషన్ గేట్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో డ్యామ్‌లలో డ్రెడ్జింగ్, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నీటి సంరక్షణ, డ్యామ్‌ల భద్రతకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.
తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు నిరంతరాయంగా నీటి సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు టీటీడీ అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్, శాంతారామ్, ఎస్‌ఈ వేణు గోపాల్, ఈ ఈ. సుధాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

-- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 29):

అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన గురువారం తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకుగాను ప్రభావిత ప్రాంతాలకు 475 మందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించినట్లు వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల్లో ఏర్పడిన నీటి నిల్వలను తొలగించడం, మురుగు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, క్లోరినేషన్ చేపట్టడం వంటి పనులకు ఈ ప్రత్యేక బృందాలు ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

వర్షానికిసైతం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి సుభాష్

తుపాను బీభత్సంలోనూ అన్నదాతలకు అండగా మంత్రి సుభాష్.. వరి పంటకు భారీ నష్టం.. రైతులు ఆందోళన చెందవద్దు

ఇన్‌పుట్ సబ్సిడీ అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధం.. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి భరోసా

కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 29:

అర్నబ్ తుపాను సృష్టించిన బీభత్సంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ.. వారి కష్టాలను స్వయంగా తెలుసుకుని, తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా అధికారులను అప్రమత్తం చేస్తూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ఉదయం నుంచి రామచంద్రపురం నియోజకవర్గంలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, నేలకొరిగిన చెట్లు, దెబ్బతిన్న పంట పొలాలు, తుపాను కారణంగా ప్రజలకు ఎదురైన ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఉదయం నుంచి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ, రహదారుల పునరుద్ధరణ పనులను పర్యవేక్షించడం, పంట నష్టాన్ని పరిశీలించడం, పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ధైర్యం చెప్పడం ద్వారా మంత్రి సుభాష్ ప్రజలకు అందుబాటులో ఉన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల మధ్యనే ఉంటూ వారికి భరోసా కల్పించడం, సహాయక చర్యలు వేగంగా జరిగేలా చొరవ చూపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి సుభాష్ వెంట రామచంద్రపురం డిఎస్పి ఎం శేషు, గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, జనసేన నాయకుడు చిక్కాల దొరబాబుతో పాటు కూటమి పార్టీల నాయకులు పాల్గొని సహాయక చర్యలకు సహకరించారు.

మాగుంటకు ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, పువ్వాడి,దారపనేని, బైరెడ్డి

కనిగిరి అక్టోబర్ 29 అంకుశం న్యూస్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండల కూటమి బలపరిచిన జడ్పిటిసి అభ్యర్థి సమీక్షా సమావేశంలో పాల్గొనటానికి పామూరు విచ్చేసిన పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నర్సింహారెడ్డి, జడ్పిటిసి అభ్యర్థి జాహ్నవి రెడ్డి, తర్వాత కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, గద్దె గంగయ్య చౌదరి,పామూరు మండల ఎంపీపీ అభ్యర్థి పువ్వాడి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, ఎఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షులు చుంచు కొండయ్య, కోడిగుడ్లపాడు ఎంపీటీసీ పువ్వాడి వెంకటలక్ష్మి, గోళ్ళ భాస్కర్ రావు, పామూరు ఒకటవ ఎంపీటీసీ వరి కూటి చిరంజీవి, రెండవ ఎంపీటీసీ గాలి వెంకట్ , మూడవ ఎంపీటీసీ ఆర్ఆర్ రెహనా రఫీ, నాలుగో ఎంపీటీసీ షేక్ దిల్షాద్ చినహాజిమలన్ , ఐదో ఎంపీటీసీ అంచూరి వెంకట్ రెడ్డి, కంబాలదిన్నె ఎంపీటీసీ పోక వెంకటరత్నం, మోపాడు ఎంపీటీసీ మోరు పోయిన గిడ్డయ్య యాదవ్, దాదిరెడ్డిపల్లి ఎంపీటీసీ గుర్రం నాగేశ్వరరావు, వగ్గంపల్లి ఎంపీటీసీ ఏలికా నారాయణ, కోడిగుడ్లపాడు టిడిపి నాయకులు మానం మల్లికార్జునరావు, దారపనేని రాజేంద్రప్రసాద్, మట్లే రాహుల్ యాదవ్, యరశింగ్ రాయుడు, మొరు బోయిన నరసింహారావు, పామూరు మాజీ సర్పంచ్ లు డివి మనోహర్ ప్రసాద్, కావిటి సుబ్బయ్య, యాదాల వెంకట సాయి కిరణ్, సోమిశెట్టి నారాయణ, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, తదితర టిడిపి శ్రేణులు మాగుంటకు ఘనంగా స్వాగతం పలికారు.

పుట్టపర్తి జెడ్పీటీసీ అభ్యర్థి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి విస్తృత ప్రచారం.

అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 29 పుట్టపర్తి జెడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన రెడ్డి పోటీ చేస్తున్న సందర్భంగా ఈరోజు నీడిమామిడి, కోట్లపల్లి, పైపల్లి, పెడపల్లి, వెంగళమ్మ చెరువు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను, స్థానిక నాయకులను, జనసేన పార్టీ కార్యకర్తలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో వారికి కేటాయించిన గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో పుట్టపర్తి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, లాయర్ సుభాష్, ఎర్ర సత్యం, దాసరి వెంకటాద్రి, పెద్ద రంగప్ప, రామ సుబ్బారెడ్డి, జగన్ గారు తదితర కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భయం వద్దు.. ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

తెలుస్తాయి.. అందుకే క్షేత్ర స్థాయికి వచ్చాను. నష్టపోయిన ఒక్కో కొబ్బరిచెట్టుకు రూ. 1,500, ఆయిల్ పామ్ చెట్టుకు కూడా రూ. 1,500, పునరావాస కేంద్రం నుంచి వెళ్లే వారికి 25 కేజీల బియ్యం, ఒక సరుకుల ప్యాకేట్టు, ఖర్చులకు డబ్బులు అందిస్తాం. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. దురదృష్టం కొద్దీ ఏడుగురు చనిపోయారు. తుఫాన్లు రావడం లేదని... అతి జాగ్రత్తలు తీసుకుంటున్నారంటూ కొందరు ఎగతాళిగా మాట్లాడుతున్నారు.

ప్రజల కోసం పని చేస్తున్నప్పుడు ఇలాంటివి పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వ యంత్రాంగానికి చెబుతున్నా. కోనసీమలో 8 వేల కరెంట్ పోల్స్ పడిపోయాయి. పడిపోయిన పోల్స్ అన్నింటిని ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా విద్యుత్ పునరుద్ధరిస్తాం. విద్యుత్ పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి 1000 మందిని సిబ్బందిని పంపాలని కోరాం. అవసరమైతే కర్నాటక, తమిళనాడు నుంచి కూడా రప్పిస్తాం. పడిపోయిన పాకలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాను. బోట్లు రిజిస్ట్రేషన్ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని పలువురు మత్స్యకారులు సీఎం దృష్టికి తీసుకరావడంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు.

నేను తెలుగుదేశం కార్యకర్తనే షేక్షావలి

షేక్షావలికి టిడిపి కండువా ఏసి సాధారణంగా ఆహ్వానించి తెలుగుదేశం నాయకులు

అంకుశం న్యూస్,నల్లమాడ,అక్టోబర్: 29: సత్య సాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం,నల్లమాడ మండల కేంద్రమైన పాత మసీదు వీధిలో ఉండే షేక్షావలి ప్రచారంలో పాల్గొన్నారు.తెలుగుదేశం నాయకులు ఆప్యాయంగా షేక్షావలికి తెలుగుదేశం కండువా వేసి ప్రతి టిడిపి నాయకులు,కార్యకర్తలు నల్లమాడఎంపీటీసీ 1 అభ్యర్థి తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త రషీద్ ఖాన్ సతీమణి పఠాన్ అక్తర్ జాన్ గెలుపునకు కృషి చేయాలని తెలిపారు.టిడిపి పులేటి షేక్షావలి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మభ్యపెట్టి వైఎస్ఆర్సిపి కండువా చేశారని నేను తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మా కుటుంబం తెలుగుదేశం వెంబడి ఉందని తెలుగుదేశం అంటే మాకు ప్రాణం అని వైఎస్ఆర్సిపి మభ్యపెట్టే మాటలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అమాయకులైన తెలుగుదేశం కార్యకర్తలను మభ్య పెట్టాలని చూస్తే గుణపాఠం తప్పదని నల్లమాడ ఎంపిటిసి 1అభ్యర్థిని గెలుచుకొని మా సత్తా చూపుతామని సందర్భంగా నాయకులు తెలియజేశారు.నల్లమాడ ఎంపీటీసీ1 ప్రచారంలో మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,సలాం ఖాన్,మైలే రామచంద్ర,టెంటు కేశవరెడ్డి,బాబావాలి,ఎంపీటీసీ అభ్యర్థి భర్త రషీద్ ఖాన్,మేడాపురం నరసింహులు,బి రమేష్,రహంతుల్లా,ఏ ఎల్ నరసింహులు,నాగేంద్ర,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

40 వార్డ్ లో అభివృద్ధి జరగాలంటే

జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి గాజులపల్లి యమునని ఒక్క అవకాశం కల్పించి గెలిపించండి.భైరవ ప్రసాద్.

అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:29: కదిరి పట్టణంలో ఏ ప్రాంతంలో చూసినా డ్రైనేజీ,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కొరత ఏర్పడింది కదిరి పట్టణంలో ఉన్నామా లేదా మారుమూల ప్రాంతాల్లో ఉన్నామా అన్నట్లుగా ప్రతి ప్రాంతమూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. 40 వార్డులో సరైన వసతులు లేక విషపూరిత పురుగులు వల్ల ఇబ్బందులు పడుతున్నారు రోడ్లు లేవు కాలువలు లేవు కావున జనసేన పార్టీ తరపున గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థి గాజుల పల్లి యమునని గెలిపిస్తే మీ ప్రాంత అభివృద్ధి చెందుతుంది.ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే నాయకులు వద్దు అభివృద్ధి కోసం మీకు అండగా నిలబడే వారిని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది.జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధి కోసం చేస్తున్న తీరును ఆదర్శంగా తీసుకొని మహిళ 40 వ వార్డ్ లో పోటీ చేస్తోంది ఆమెను మీ కుటుంబ సభ్యురాలిగా భావించి ఒక్క అవకాశం కల్పిస్తూ మీ అమూల్యమైన ఓటును గాజుగ్లాస్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని జనసేన పార్టీ తరపున కోరుకుంటున్నామని ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భైరవ ప్రసాద్ గారు తెలిపారు.జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న గాజులపల్లి యమునా మాట్లాడుతూ వార్డ్ ప్రజలు ఒక్క అవకాశం కల్పించండి మన వార్డ్ అభివృద్ధికి కోసం కృషి చేస్తాను మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థిస్తున్నాని అన్నారు. ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు, జన సైనికులు , వీర మహిళలు , పాల్గొన్నారు.

13వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:29 కూటమి తరపున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుర్లపల్లి విజయ్ కుమార్ ని, మేయర్ అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేస్తున్న అజేష్ బాబు తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలిచి, వారికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

తప్పుడు వార్తలు, వదంతులు వ్యాప్తి చేస్తే ఉపేక్షించేది లేదులి
గ్రూపు అడ్మిన్లపైనా చర్యలు
నిర్ధారణ చేసుకోకుండా ఎలాంటి సమాచారాన్ని ఫార్వర్డ్ చేయొద్దులి
జిల్లా ఎస్పీ పి.జగదీష్

అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 29 అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోమున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు, వదంతులు వ్యాప్తి చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ లి హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించేలా, ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టడం, సందేశాలు పంపడం, ఇతరులకు ఫార్వర్డ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ తదితర సోషల్ మీడియా వేదికలపై వచ్చే సమాచారాన్ని అధికారిక వర్గాల ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే నమ్మాలని తెలిపారు. కుల, మత, వర్గ విభేదాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు, వ్యక్తులపై నిరాధార ఆరోపణలు, మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు, నకిలీ ప్రకటనలను ప్రచారం చేయడం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని స్పష్టం చేశారు.

సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలి :

గ్రూపుల్లో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలు, ఎన్నికలకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని గుర్తించినప్పుడు తగిన చర్యలు తీసుకోవాలి. అలాంటి పోస్టులను ప్రోత్సహించడం, ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేయడం లేదా వాటి ప్రచారానికి సహకరించడం వంటి చర్యలకు పాల్పడితే, సంబంధిత వ్యక్తుల పాత్ర, బాధ్యత, వర్తించే చట్టపరమైన నిబంధనల ఆధారంగా గ్రూపు అడ్మిన్లపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వారిని గుర్తించేందుకు పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, వారి అనుచరులు, ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ జగదీష్ సూచించారు . ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

కూటమి ప్రభుత్వానికి ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలి

ఓడీసీ మండలంలో వైసీపీ ప్రచారం ముమ్మరం

అంకుశం న్యూస్,ఓడిసి,అక్టోబర్:29 :శ్రీ సత్యసాయి జిల్లా,ఓబులదేవరచెరువు మండలంలోని తిప్పేపల్లి,చింతమానుపల్లి,కొండకమర్ల,అల్లాపల్లి,ఇనుగలూరు,సున్నంపల్లి తదితర గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.పార్టీ నాయకులు,అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ అభ్యర్థి మద్దే రాజు నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని,అక్కచెల్లెమ్మలకు నెలకు రూ. 1,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి నెరవేర్చలేదని ఆరోపించారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్లు అందిస్తామన్న హామీ కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరాశకు గురిచేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటు ద్వారా సమాధానం చెప్పాలని రాజు నాయుడు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు,సంక్షేమ హామీల అమలును దృష్టిలో పెట్టుకుని ఓటర్లు నిర్ణయం తీసుకోవాలని,ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే పాలన రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు,కార్యకర్తలు,హాజరై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.

నగరంలో ముమ్మరంగా ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి,కుమార్తె అశ్రిత ఎన్నికల ప్రచారం

అంకుశం న్యూస్,అనంతపురం,అక్టోబర్: 29: 45,48డివిజన్లలో ప్రచార కార్యక్రమం నిర్వహించిన దగ్గుపాటి శ్రీలక్ష్మికి మహిళల నుంచి అనూహ్య స్పందన లభించింది.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి,కుమార్తె అశ్రిత ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.నేడు 45,48 డివిజన్ లలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రచారం చేపట్టారు.స్థానిక మహిళా నేతలు,కూటమి నాయకులతో కలిసి ఆమె ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. 45వ డివిజన్ టిడిపి అభ్యర్థి దాదా ఖలందర్,48వ డివిజన్ టిడిపి అభ్యర్థి సంగీత ఇతర నాయకులతో కలిసి ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి శ్రీలక్ష్మి మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా కూటమి ప్రభుత్వం నగరంలో చేపట్టిన రికార్డు స్థాయి అభివృద్ధి కార్యక్రమాలను అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు.నగర సమగ్ర వికాసం కోసం,మౌలిక వసతుల కల్పన నిరంతరాయంగా సాగాలన్నా మున్సిపల్ కార్పొరేషన్‌లో కూటమి జెండా ఎగరడం ఎంతో అవసరమన్నారు.కేంద్రం,రాష్ట్రంలో,స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు.నగర మేయర్ గా అజేష్ గెలిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.ప్రజలంతా మేయర్ తో పాటు 62డివిజన్ లోని కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని శ్రీలక్ష్మీ కోరారు.

మున్సిపల్ ఎన్నికలకు 36,351 మందితో భద్రత

-- డ్రోన్లు, సీసీటీవీలు, వీడియో చిత్రీకరణతో నిరంతర నిఘా
-- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడి

(అంకుశం, అమరావతి, అక్టోబర్ 29): రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పోలింగ్ కోసం 36,351 మంది పోలీసులను నియమించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణలో విధులు భాగంగా ఎస్పీలు 34 మంది, అదనపు ఎస్పీలు 52, డీఎస్పీలు 152, సీఐలు/ఆర్ఐలు 662, ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు 1,564 మందిని నియమించామన్నారు. అదేవిధంగా ఏఎస్ఐలు/ఏఆర్ఎస్ఐలు 2,111, సివిల్ హెడ్ పోలీసు కానిస్టేబుళ్లు/ఏఆర్‌హెచ్‌సీలు 4,505, సివిల్ పోలీసు కానిస్టేబుళ్లు /ఏఆర్‌పీసీలు 17,017, హోంగార్డులు 6,179 మందిని బందోబస్తు కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,372 పోలింగ్ స్టేషన్ లొకేషన్ల పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. వీటిలో అతి సున్నితమైన 671 కేంద్రాలకు 3,355 మంది, సున్నితమైన 1,233 కేంద్రాలకు 4,943 మంది పోలీసు సిబ్బందిని కేటాయించారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు.

సత్య సాయి కార్మికుల ఐదు నెలల బకాయి వేతనాలు ఇప్పించేందుకు కృషి చేయండి

సెంట్రల్ యూనివర్సిటీ విసి నీ కోరిన సిఐటియు నాయకులు

బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ అక్టోబర్ 29 సత్యసాయి మంచినీటి సరఫరా పథకంలో పనిచేస్తున్నటువంటి కార్మికుల ఐదు నెలల వేతనాలు బకాయి ఉన్నాయని వాటిని ఇప్పించేందుకు కృషి చేయాలని సెంట్రల్ యూనివర్సిటీ విసీని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు సత్యసాయి కార్మిక సంఘం నాయకులు మధు వన్నూరప్ప శ్రీరాములు వీసీని కోరారు. గురువారం సాయంత్రం సెంట్రల్ యూనివర్సిటీ ఈసీని కార్మిక సంఘం నాయకులు కలిశారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ జిల్లాలో సత్య సాయి కార్మికులు ఐదు నెలల వేతనాలు మంజూరు కాకపోవడంతో ధర్నా చేస్తున్నారన్నారు. అందులో భాగంగా సెంట్రల్ యూనివర్సిటీకి నీరును సరఫరా చేయడం లేదన్నారు. బకాయి ఉన్న వేతనాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఈసీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వేతనాలు సక్రమంగా రాకపోవడంతో కార్మికులు పండగలకు, పస్తులు ఉండాల్సిన

పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలన్నారు. వేతనాలు మంజూరు అవుతే జిల్లావ్యాప్తంగా సత్య సాయి కార్మికులు నీటిని సరఫరా చేస్తారన్నారు.

ఆంధ్ర సరిహద్దు చెక్పోస్టులు ఆకస్మిక తనిఖీ

అంకుశం న్యూస్ విడపనకల్ అక్టోబర్ 29 : ఆంధ్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను ఉరవకొండ రూరల్ సీఐ ఈరన్న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖిలో భాగంగా విడపనకల్ మండల పరిధిలోని డోనకల్ చెక్పోస్ట్ మరియు విడపనకల్ స్టేట్ బోర్డర్

చెక్ పోస్ట్ లలో వాహనాలను ఆపి తనిఖీ చేసి వాహనదారులకు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఖాజా హుస్సేన్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం అభివృద్ధి కావాలంటే తనను గెలిపించాలి!

వై సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కాచర్ల ఆంజనేయులు

అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 29 ధర్మవరం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీటు కోసం వైసి పి అభ్యర్థి కాచర్ల ఆంజనేయులు చేనేత రంగం తరుపున పోటీ లో వున్నారు. ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆదేశాల తో ప్రస్తుతం ధర్మవరం మున్సిపల్ చైర్మన్ వైసిపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నానని ప్రజలు తమ విలువైన ఓటు వేసి గెలిపిస్తే ధర్మవరం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం త్రాగు నీటి సమస్య అధికంగా ఉందని ఈ సమస్య వార్డు పరిశుభ్రత చర్యలు తీసుకుని చేనేత నిలయం ధర్మవరం సుందరంగా తీర్చి దిద్దు తామని కాచర్ల ఆంజనేయులు పేర్కొన్నారు

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తాం...

అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్ గారు..

అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 29 అల్లర్లు సృష్టించిన ఓటర్లను బెదిరించిన అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని. అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్ గారు హెచ్చరించారు.

జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులతో ఎన్నికల నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ధర్మవరం పట్టణ డీఎస్పీ, జగన్నాథ్ రాజు, సీఐలు, రెడ్డప్ప, జయ నాయక్ ఎస్ఐలతో కలిసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పోటీ చేస్తున్న అభ్యర్థులు, నాయకులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి, పోలీసు ఆంక్షలపై స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

ఓటర్లను బెదిరించినా, భయభ్రాంతులకు గురిచేసినా ఉపేక్షించేది లేదు.

ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఓటర్లపై ఒత్తిడి తీసుకురావడం, బెదిరింపులకు పాల్పడడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. అమల్లో ఉన్న సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీసు చట్టం నిబంధనలను ఉల్లంఘించరాదు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం అనవసరంగా రోడ్లపై, టీ దుకాణాల వద్ద, ఇతర

కూడళ్లలో గుంపులుగా గుమిగూడరాదని, పోలీసుల నిబంధనలో తప్పక పాటించాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా సంబంధిత చట్టపరమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, అవసరమైన మేరకు అరెస్టులు చేయడంలో వెనుకాడమని అడిషనల్ ఎస్పీ స్పష్టం చేశారు. పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులు, ఇప్పటికే పలు క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉన్నవారి నేర చరిత్రను పరిశీలించి, నిబంధనల ప్రకారం రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ అనుచరులకు తగిన సూచనలు ఇవ్వాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఎన్నికల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారెవరైనా చట్టానికి అతీతులు కారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించి ధర్మవరం మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలి అని అడిషనల్ ఎస్పీ శ్రీ కె.వి. మహేష్ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జగన్నాథరాజు, సిఐలు రెడ్డప్ప జయ నాయక్ , సునీత ఎస్ఐలు పాల్గొన్నారు.

కంది పంటలో సస్యరక్షణ ద్వారా అధిక దిగుబడులు

ఉరవకొండ డివిజన్ ఏడిఏ.ఎస్ సత్యనారాయణ

అంకుశం న్యూస్ ఉరవకొండ అక్టోబర్ 29 : ఖరీఫ్ 2026 సీజన్ నందు ఉరవకొండ వ్యవసాయ సబ్ డివిజన్ నందు కంది పంట సాధారణ విస్తీర్ణం 28939 హెక్టార్లు కాగా 44,343 హెక్టార్లలో పంట సాగు విస్తీర్ణంలో సాగు చేసినట్లు ఉరవకొండ డివిజన్ ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు కంది పంట మొక్క ఎదుగుదల మరియు మొక్క పూత, మొగ్గ దశలో ఉన్నదని, అయితే కంది పంటకు ఈ దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టితే అధిక దిగుబడులు పొందే అవకాశం ఉన్నది.

ఈ దశలో కంది పంటకు ఆకు చుట్టు పురుగు, కాయ తోలుచు పురుగు/ శనగపచ్చ పురుగు, మరుకా మచ్చల పురుగు, కాయ ఈగ లాంటి పురుగులు ఆశించే అవకాశం ఉన్నది. కావున రైతు సోదరులు పంట పూత మరియు మొగ్గ దశలో పురుగు గుడ్లను, తొలిదశ పురుగులను గమనించిన వెంటనే 5% వేప గింజల కషాయాన్ని లేక వేప సంబంధమైన మందు అజాడిరిక్టిన్ లను పిచికారి చేయాలి. ఎకరానికి 4 లింగాకర్షణ బుట్టలను అమర్చి పురుగు ఉనికిని గమనించి తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలి.

కంది పంటను ఆశించే చీడపీడలు వాటి నివారణ చర్యలు

మరుకా మచ్చల పురుగు దీనిని పూత పురుగు లేక గూడు పురుగు లేదా బూజు పురుగు అని అంటారని,ఈ పురుగు ఒకటి రెండు దశలు పూమొగ్గల లోపలే ఉండి తినివేస్తాయని,తర్వాత దశలో లేత ఆకులను, పూతను లేత పిందెలను మరియు కాయలను కలిపి గూడుగా చేసుకొని

కాయ అడుగుభాగాన చిన్న రంధ్రం చేసి లోపలికి వెళ్లి కాయలలోని గింజలను తినేసి వాటిని డొల్ల చేస్తుందన్నారు.

నివారణ చర్యలు: క్లోరోపైరిఫాస్ 2.5 మి. లీ లేదా ఎసిఫేట్ 1 గ్రాము లేదా థయోడికార్డ్ 1 గ్రా లేదా నోవాల్యూరాన్ 1.0 మి.లీ లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా ఫ్లూ బెండిమైడ్ 0.2 0.2 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా లేదా క్లోరాంట్రాని లిప్రోల్ 0.3 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.కాయ ఈగ ఈ పురుగు ఆశించినప్పుడు నష్టం బయటకు కనిపించదు దీని పిల్ల పురుగులు కాయలోపలే ఉండి గింజలను తినేస్తాయి తల్లి పురుగు లేత పిందె దశలో కాయలపై గ్రుడ్లు పెడుతుందని

నివారణకు ఈ దశలో 5%శాతం వేప గింజల కషాయం పిచికారి చేయాలి. గింజ గట్టి పడే దశలో డైమిథోయేట్ 2.0 మి.లీ లేదా ప్రొఫెనోపాస్ 2.0 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.కాయ తొలుచు పురుగు లేదా శనగపచ్చ పురుగులి: ఈ పురుగు పూత, పిందె దశలో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుండి మరొక కాయకు ఆశిస్తుంది.

నివారణ చర్యలు: పురుగు ఉధృతిని బట్టి పైరు,మొగ్గ, తొలిపూత దశలో ఉన్నప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా కాయ దశలో ఎసిఫేట్ 1.5 గ్రా లేదా ల్యాండా సైహలొత్రిన్ 1.0 మి. లీ లేక ఇండాక్సకార్బ్ 1.0 మిల్లీ లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

పుట్టపర్తి విమానాశ్రయంలో జేసీ పవన్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం

సత్యసాయి బాబా దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసిన జేసీ పవన్ కుమార్ రెడ్డి

అంకుశం న్యూస్,పుట్టపర్తి, అక్టోబర్:29: సత్యసాయి బాబా దర్శనార్థం పుట్టపర్తికి విచ్చేసిన జేసీ పవన్ కుమార్ రెడ్డికి పుట్టపర్తి విమానాశ్రయంలో నాయకులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు.ఈ కార్యక్రమంలో జెసీ ముఖ్య అనుచరుడు నిషార్ అహ్మద్,పెద్దన్న,పుట్టపర్తి మున్సిపాలిటీ 26వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ జయరాం,లాయర్ హరికృష్ణ,రామ్,లక్ష్మణ్,షామీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.జేసీ పవన్ కుమార్ రెడ్డి పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా నాయకులు,అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.

ఎమ్మెల్యే సునీతను కలిసిన కనగానపల్లి ఏకగ్రీవ ఎంపీటీసీలు.....

అంకుశం న్యూస్, రామగిరి, అక్టోబర్:29 కనగానపల్లి మండలానికి చెందిన ఏకగ్రీవ ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసారు. నియోజకవర్గ వ్యాప్తంగా 24చోట్ల ఎంపీటీసీలు ఏకగ్రీవం కాగా.. ఇందులో కనగానపల్లి మండలానికి చెందిన వారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. తగరకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సాకే స్వాతి, వేపకుంట ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్న కుళ్లాయప్ప, కే.ఎన్.పాళ్యం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన జోగి ఆంజనప్పలు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఎంపీటీసీలకు శాలువాలు కప్పి అభినందనలు తెలుపుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 29: అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభివృద్ధికి కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పొలమూరులో పాస్టర్స్ ఫెలోషిప్

సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో 20 వేల మెజార్టీతో గెలిపించడంలో మీ పాత్ర కీలకమన్నారు. మన నియోజకవర్గంలో ఎక్కడ మత ప్రేరేపిత విద్రోహశక్తులకు తావు లేకుండా సామరస్య వాతావరణంలో మనమంతా ముందుకెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సభ్యులు, కూటమి నేతలు, కూటమి అభ్యర్థులు ఉన్నారు.

గడేకల్‌లో వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు..రెండు ఎంపీటీసీ స్థానాల్లో విజయమే లక్ష్యం

అంకుశం న్యూస్ విడపనకల్ అక్టోబర్ 29 : విడపనకల్ మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధికార ప్రతినిధి కరణం భీమిరెడ్డి ప్రచార కార్యక్రమంలో పాల్గొని పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రజల మద్దతు

కోరారు.గడేకల్-1 ఎంపీటీసీ అభ్యర్థి కురుబ శకుంతల,గడేకల్-2 ఎంపీటీసీ అభ్యర్థి మొండి హంపయ్యలను వైఎస్సార్‌సీపీ తరఫున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి,గెలిపించాలని పిలుపునిచ్చారు.గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం పార్టీ అభ్యర్థులకు అండగా నిలవాలని ఓటర్లను కోరారు.పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేసి రెండు ఎంపీటీసీ స్థానాల్లో విజయాన్ని సాధించాలని సూచించారు.ఓటర్లకు కరణం భీమిరెడ్డి విజ్ఞప్తి:గడేకల్ అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే కీలకం.ప్రజల ఆశీస్సులతో కురుబ శకుంతల,మొండి హంపయ్యలను ఎంపీటీసీలుగా గెలిపించి,గ్రామాభివృద్ధికి బలమైన పునాది వేయండి.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి”అని కరణం భీమిరెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు.

ప్రజలు ముందుచూపుతో ఆలోచించి ఓటు వేయండి...

వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి 61, 62, 60, 58 డివిజన్లలో ప్రచారం....

అంకుశం న్యూస్,అనంతపురం, అక్టోబర్ : 29 జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో దోపిడీ పాలన సాగుతోందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీని గెలిపిస్తే ప్రజలకు జవాబుదారీగా తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. గురువారం వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి నగరంలోని 61, 62, 60, 58 డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు వాసంతి, బిందుప్రియ, సుజాత, భవాని తరఫున ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం ప్రజలు విజ్ఞతతో ముందుచూపుతో ఆలోచించి మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పరిపాలన ఎలా సాగిందో గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లామన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనుచరులు దోపిడీ చేస్తున్న వైనాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలంతా కలిసికట్టుగా నగరాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ఆర్‌సీపీని గెలిపిస్తే దుర్మార్గుల నుంచి, దౌర్జన్యకారుల నుంచి ప్రజలను రక్షిస్తామన్నారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని ఎద్దేవా చేశారు. తమను గెలిపిస్తే నగర ప్రజలకు మౌలిక సదుపాయాలను మరింత చేరువ చేస్తామని అనంత భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక హామీల అమలులో వైఫల్యం చెందిందన్నారు. నగరంలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా 1300 పింఛన్లను తొలగించినట్లు చెప్పారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పింఛన్ అనేవి మోసపూరిత హామీలుగానే నిలిచిపోయాయని విమర్శించారు. బీసీ కులానికి చెందిన విద్యావంతుడైన రమేష్‌గౌడ్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టామని, ఆయనతో పాటు అన్ని డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అనంతపురం నగరం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

విజయవాడమేయర్‌గా వంగవీటి రాధాకృష్ణ గెలుపు ఖాయం

40 ఏళ్ల ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాం --

విజయవాడ పార్లమెంట్ సభ్యులుఎంపీ కేశినేని చిన్ని

అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 29 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ నగరంతో పాటు ఎన్టీఆర్ జిల్లాలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని, నగరంలోని 86 డివిజన్లలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో పాటు మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ నాయకులు బుద్దా వెంకన్న, గద్దె అనురాధ, బీజేపీ నాయకుడు షేక్ బాజీ, టిడిపి ఎన్నికల ఇంచార్జ్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. ఎక్కడా రెబల్ అభ్యర్థులు లేకుండా ఇప్పటికే చాలావరకు చర్చలు జరిపామని, ఇంకా కొన్ని ప్రాంతాల్లో స్వతంత్రంగా పోటీలో ఉన్నవారు తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రెబల్ అభ్యర్థులుగా కొనసాగితే ఆయా పార్టీల నుంచి సస్పెండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. తమకు అందిన సర్వేల ప్రకారం విజయవాడలోని 86 డివిజన్లలో కూటమి అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని, మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు భారీ మెజారిటీ రాబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు.

40 ఏళ్ల ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి చూపించామని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. విజయవాడలో 26 వేల మందికి ఇళ్ల పట్టాలు అందించి, రిజిస్ట్రేషన్ పత్రాలు ఇచ్చామని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యకు శాశ్వత నివాస, యాజమాన్య హక్కులు కల్పిస్తూ పరిష్కారం చూపించామని వివరించారు. 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించి, వారిని లక్షాధికారులుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానిదేనని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తిస్తున్నారని, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తెలిపారు.

విజయవాడ మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.1,850 కోట్లు

విజయవాడ నగరంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు సుమారు రూ.1,800 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేశామని ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్ద విజయవాడ ఎమ్మెల్యేలందరం సమావేశమై నగర అవసరాలను వివరించామని తెలిపారు. కొత్త కౌన్సిల్ ఏర్పడిన తర్వాత మేయర్‌గా ఎన్నిక కాబోతున్న వంగవీటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సుమారు రూ.1,850 కోట్ల నిధులు తీసుకొచ్చి విజయవాడలో మంచినీటి సమస్యతో పాటు నగరంలోని ఇతర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడతలవారీగా కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లిస్తున్నామని, కొత్త కౌన్సిల్ ఏర్పడిన అనంతరం మిగిలిన బకాయిలను కూడా పూర్తిగా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ చిన్ని తెలిపారు. వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తమ విజయానికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు.

వంగవీటి రాధాకృష్ణకు ప్రజల ఆశీర్వాదం ఉంది -- ఎంపీ చిన్ని

విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూవిజయవాడ కార్పొరేషన్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని, మొత్తం 86 డివిజన్లలో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో విజయవాడ మేయర్‌గా బాధ్యతలు చేపట్టి నగర అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కూటమి పాలనకు స్థానిక ఎన్నికలు రెఫరెండం -- గద్దె అనురాధ

టీడీపీ నాయకురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు రెఫరెండంగా భావిస్తున్నామని తెలిపారు. కూటమి పార్టీల మధ్య చిన్నపాటి సమస్యలు ఉన్నా చర్చల ద్వారా పరిష్కరించుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. మొత్తంగా విజయవాడ నగరంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా కూటమి నాయకులు ఎన్నికల బరిలోకి దిగుతున్నారని, కొత్త కౌన్సిల్ ద్వారా నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

అంకుశం న్యూస్అనంతపురము, అక్టోబర్ 29 : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో గురువారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అవినీతి నిర్మూలన, నిజాయితీ, నైతిక విలువలు, పారదర్శకతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఈ. రమేష్ బాబు, విజిలెన్స్ అధికారి, సామాజిక శాస్త్ర విభాగాధిపతి, డీన్ ప్రొఫెసర్ జి.వి. రమణ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సోమశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అవినీతి వల్ల సమాజానికి కలిగే నష్టాలను వివరించారు. అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తమ ప్రసంగాల ద్వారా పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే నిజాయితీ, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ అవినీతి నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. నిజాయితీగా విధులు నిర్వర్తించడం, అవినీతికి దూరంగా వుండటం, సమాజంలో నైతిక విలువలను పెంపొందించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేసి, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని సంకల్పించారు. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పారదర్శకతకు, న్యాయానికి, నైతికతకు ప్రాధాన్యతని వ్వాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "అవినీతి రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత --- నిజాయితీ మన జీవన విధానం కావాలి" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

పువ్వాడి దంపతులను ఘనంగా సన్మానించిన మాజీ ఏఎంసి దారపనేని,తిరి వీధి, మానం

కనిగిరి అక్టోబర్ 29 అంకుశం న్యూస్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండల చిలంకూరు ఎంపీటీసీ గా పువ్వాడి వెంకటేశ్వర్లు, తూర్పు కోడిగుడ్లపాడు ఎంపీటీసీగా పువ్వాడి వెంకటేశ్వర్లు సతీమణి పువ్వాడి వెంకటలక్ష్మి లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భముగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి శ్రేణులు దారపనేని రాజేంద్రప్రసాద్, దారపనేని చిన్న చిన్నయ్య,తిరి వీధి కేశవరావు, మానం మల్లికార్జునరావు లు గురువారం పూలమాలలు వేసి దుశ్యాలవల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ మా స్వగ్రామమైన తూర్పుగోడిగుడ్లపాడు ఎంపీటీసీగా మా కుటుంబ సభ్యురాలు పువ్వాడి వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మాకెంతో ఆనందదాయకం అన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా లో కనిగిరి నియోజకవర్గం నుండి ఎంపీపీ అభ్యర్థి పువ్వాడి వెంకటేశ్వర్లు కావటం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిరియం సుబ్బరాయుడు, తిరివీధి చంద్ర, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు, మక్కా నాగరాజు, మానం కిరణ్, మానం వెంగళరావు, చెనికల మాల కొండయ్య,(బిస్కెట్) చెనికల రామయ్య, చెనికల శ్రీనివాసులు, మానం నాగేంద్ర, మానం వెంకట బాజీ, మానం కొండలరావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి

- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 29 : మున్సిపాలిటీ ఎన్నికల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. గురువారం గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రాలను అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ తో కలిసి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పలు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా రిసెప్షన్ మరియు మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద ఏవిధమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, తహసిల్దార్ పుణ్యవతి, ఎలక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో అక్టోబర్ 30న మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

అంకుశం న్యూస్ పుట్టపర్తిఅక్టోబర్, 29: శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని అర్హులైన సర్వీసు ఓటర్లకు మరియు ఎన్నికల విధుల్లో పాల్గొను సిబ్బందికి ఉద్దేశించిన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడానికి, రేపు శుక్రవారం (30.10.2026) జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని ఆయా మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ఈ సదుపాయాన్ని అందుబాటులో ఉంచడమైనది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది మరియు ఇతర అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరింది. సమయం: ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.ప్రదేశం: సంబంధిత మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు సర్వీసు ఓటర్లు సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాలలో ఎన్నికల విధులకు కేటాయించిన ఉత్తర్వులతో ఓటరు గుర్తింపు కార్డు లేదా ఇతర అధికారిక గుర్తింపు పత్రాలతో హాజరై, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ నిర్వహించడానికి అన్ని మండల కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు మరియు గట్టి భద్రతను పూర్తి చేయడం జరిగింది.

అభివృద్ధికి కాంక్షించేవారికి ఓటేయండి

రాప్తాడు అంకుశం న్యూస్ అక్టోబర్ 28 రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే వారికి ఓటు వేసి గెలిపించాలని సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్ పిలుపునిచ్చారు. మరూరు గ్రామంతోపాటు పలు గ్రామాల్లో గురువారం గ్రామ వీధుల్లో తిరుగుతూ జడ్పిటిసి అభ్యర్థి గుండ్లమడుగు జయలక్ష్మికి, మరూరు ఎంపీటీసీ అభ్యర్థి కొండపల్లి రాజేశ్వరి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఉమాపతి వెంకటేష్, వీరనారప్ప, బోయ కేశవ తదితరులు పాల్గొన్నారు.